నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

గురువారం 16 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 16, 2023 | NIZAMABAD | పేజీలు : 12 PAGES




మెట్‌పల్లిలో మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న ఎమ్మెల్సీ కవిత

## కాంగ్రెస్ వస్తే కరెంట్, పెన్షన్ కట్

-వివరాలు మెయిన్‌లో..

బోధన్ సభకు హాజరైన అశేష జనవాహిని



# తడాఖా చూపాలె..

## ఓటు వజ్రాయుధం.. చైతన్యం ప్రదర్శించాలె

అభివాదం చేస్తున్న బోధన్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేలు షకీల్, బిగాల




ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

- బోధన్, అర్బన్, ఎల్లారెడ్డి ప్రజా ఆశీర్వాద సభల్లో కేసీఆర్
- ఉమ్మడి జిల్లాలో సీఎం సుడిగాలి పర్యటన
- ఎన్నికల్లో రాయీ, రత్నం గుర్తెరిగి ఓట్లెయ్యాలి
- ఆషామాషీగా ఓటెస్తే అది మనల్ని కాటేస్తుంది
- కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో కలపాలె
- బీజేపోళ్లకు ఓట్లు అడిగే అర్హత లేదు..
- కామారెడ్డి, ఎల్లారెడ్డి అభివృద్ధి బాధ్యత నాదేనని హామీ

**ఓటు వజ్రాయుధం..** ఆలోచించి దాన్ని సద్వినియోగం చేసుకోవాలె. ఎన్నికల్లో రాయీ, రత్నం గుర్తెరిగి ఓట్లెయ్యాలె. ఆషామాషీగా ఓటేస్తే అది మనల్ని కాటేస్తుందని సీఎం కేసీఆర్ హెచ్చరించారు. ప్రజలంతా తడాఖా చూపాలి.. బీఆర్ఎస్‌కు ఓటేసి రాజకీయ చైతన్యం ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. బుధవారం ఉమ్మడి జిల్లాలో ముఖ్యమంత్రి సుడిగాలి పర్యటన చేశారు. బోధన్, నిజామాబాద్ అర్బన్, ఎల్లారెడ్డిల్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని కండ్లకు కట్టినట్లు కేసీఆర్ వివరించారు. కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ గోస తప్పదన్నారు. కైలాసం ఆటలో పెద్ద పాము మింగినట్లు కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను దుర్మార్గుల చేతికి అప్పగించొద్దని కోరారు. బీజేపోడికి ఓట్లు అడిగే అర్హత లేదని, ఎవరైనా వస్తే నిలదీయాలని సూచించారు. నిజామాబాద్, బోధన్‌లో ఊహించని అభివృద్ధి జరిగిందన్నారు. సాగునీటిరంగంలో వెనుకబడ్డ కామారెడ్డి, ఎల్లారెడ్డి అభివృద్ధి బాధ్యత తనదని, జంట నియోజకవర్గాలను అద్భుతంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఎమ్మెల్యేలు షకీల్, బిగాల గణేశ్ గుప్తా, జాజాల సురేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

– నిజామాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) /బోధన్, ఖలీల్‌వాడి

లోపలి పేజీల్లో

## నేడు డిచ్‌పల్లికి కేసీఆర్

- ప్రజా ఆశీర్వాద సభకు రానున్న సీఎం
- ఏర్పాట్లను పరిశీలించిన బాజిరెడ్డి
- గులాబీమయమైన గాంధీనగర్
- రోడ్డుకు ఇరువైపులా భారీ కటౌట్లు, ఫ్లెక్సీల ఏర్పాటు

-వివరాలు 8 లో..